


నేటి దినపత్రిక
# సూర్య
18 వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

బుధవారం | 01 జనవరి 2025 | పేజీలు 8

## ప్రజల కోసం పని చేస్తేనే.. పదవులకు సార్థకత



- ఆరోగ్య సిబ్బంది 24 గం॥ ప్రజలకు అందుబాటులో ఉండాలి
- అనర్హులకు యిచ్చిన ఇంటి పట్టాలు రద్దు చేసి అర్హులకు ఇవ్వండి
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :**

ప్రజలకు అందుబాటులో వుండని ప్రభుత్వ డాక్టర్లు బదిలీలపై వెళ్లిపోవాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. ఇందుకూరుపేట మండల సమావేశానికి తొలిసారిగా విచ్చేసిన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డికి టిడిపి నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు స్వాగతం పలికారు. మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న వ్యవసాయం, విద్య, వైద్యం, ఇరిగేషన్, పంచాయతీరాజ్, హౌసింగ్ తదితర శాఖలకు సంబంధించిన మండలస్థాయి అధికారులు ఆయా శాఖలలో జరుగుతున్న పురోగతిని వివరించారు. మండలస్థాయిలో జరుగుతున్న అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి సంతృప్తి వ్యక్తం చేశారు. రైతులకు యూరియా కొరత రాకుండా చూడాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వం హయాంలో గనన్న కాలనీల పేరిట ఇళ్ళు లేని పేదలకు కేటాయించాల్సిన పక్కా గృహాలు ఇళ్ళు ఉన్న వారికే ఇవ్వడంతో నిజమైన అర్హులకు

-మిగతా 2లో

# పేదల ఇళ్లు తొలగించం



### రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :**

నెల్లూరు నగరంలోని సర్వేపల్లి కాలువ, జాఫర్ కాలువ గట్టులపై ఉన్న పేదల ఇళ్లను ఎటువంటి పరిస్థితిలో తొలగించబోమని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ స్పష్టం చేశారు. మంగళవారం నెల్లూరు నగరంలోని 16వ డివిజన్‌లోని గుర్రాల మడుగు సంఘం ప్రాంతంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో నుడా చైర్మన్ శ్రీనివాసులురెడ్డి, రాష్ట్ర వక్ఫ్‌బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్, నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యతేజల తో కలిసి మంత్రి నారాయణ పాల్గొని పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మీడియానుద్దేశించి మంత్రి నారాయణ మాట్లాడుతూ.. ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉన్న పరిస్థితులను ఒక్కొక్కటిగా చక్కదిద్దుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమంను ప్రజలకు అందిస్తుందన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం 64 లక్షల మందికి పెన్షన్లను అందజేయుటకు సంవత్సరానికి రూ.32 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. అదే సమయంలో రాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధి చెందేందుకు వివిధ రకాల పరిశ్రమలను రాష్ట్రానికి తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రతి జిల్లాకు పరిశ్రమలను తీసుకువస్తామన్నారు. పరిశ్రమలతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, ఆయా ప్రాంతాల యువతీ యువకులకు ఉద్యోగాలు వచ్చి వారి ఆర్థిక స్థితి మెరుగుపడటమే కాకుండా రాష్ట్రం ఆర్థికంగా కుదుటపడుతుందన్నారు. ప్రజలకిచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. నెల్లూరు నగర పరిధిలో 46,383 మందికి పెన్షన్లు అందజేస్తున్నామన్నారు. గతానికి ఇప్పటికీ గణనీయంగా వచ్చిన మార్పును ప్రజలందరూ చూస్తున్నారన్నారు. నగరంలో పెండింగ్‌లో ఉన్న



-మిగతా 2లో

### మైన్స్‌కు వీపీఆర్ అనుమతిస్తే చాలు..

# ప్రభుత్వ అనుమతి ఇచ్చినట్లే !

### దొడ్డిదారిన మైన్స్ తరలింపు.. వీటికి అనుమతులెలా వచ్చాయి

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**



నెల్లూరు జిల్లాలోని మైన్స్‌కు నెల్లూరు జిల్లా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అనుమతి ఇస్తే చాలు.. ప్రభుత్వ అనుమతి ఉన్నట్లేనని జిల్లా మైన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ద్వారకానాథ్‌రెడ్డి తెలిపారు. మంగళవారం జిల్లా మైన్స్ కార్యాలయానికి భారీ ఎత్తున మైన్స్ యజమానులు, మినరల్ డీలర్ లైసెన్స్‌దారులు చేరుకున్నారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో దాదాపుగా 200 మైన్స్ క్వార్జులు ఉన్నాయని, అందులో కేవలం నాలుగైదు మైన్స్‌లకు మాత్రమే అనుమతి ఇవ్వడంతో, మిగతా క్వార్జ యజమానులు దీనిపై తీవ్రస్థాయిలో నిరసన వ్యక్తం చేసి

### కొనసాగుతున్న కానిస్టేబుల్

# దేహదారుఢ్య పరీక్షలు

### 275 మంది హాజరు



**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** పోలీస్ కవాతు మైదానంలో జరుగుతున్న కానిస్టేబుల్ రిక్రూట్మెంట్‌లో భాగంగా 2వ రోజు మంగళవారం నిర్వహించిన దేహదారుఢ్య పరీక్షలకు 275 మంది అభ్యర్థులు హాజరయ్యారు. జిల్లా ఎస్పీ కృష్ణకాంత్.. ఈ రిక్రూట్‌మెంట్‌ను పర్యవేక్షించారు. వచ్చిన అభ్యర్థుల సర్టిఫికెట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ సౌజన్య, డీఎస్పీలు, కార్యాలయ అధికారులు పాల్గొన్నారు.

# సూపర్‌వైజర్ శేషయ్యను ఆదర్శంగా తీసుకోవాలి

## పదవీవిరమణలో నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ






**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థలో ప్రజారోగ్య విభాగంలో శానిటేషన్ సూపర్‌వైజర్‌గా విధులు నిర్వహిస్తూ మంగళవారం పదవీ విరమణ చేసిన కొండిశెట్టి వెంకటశేషయ్యను కమిషనర్ సూర్యతేజతోపాటు పలు విభాగాల అధికారులు ఘనంగా సత్కరించారు. కార్పొరేషన్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. 42 ఏళ్లపాటు నిరంతరం విధుల పట్ల శేషయ్య కనబరిచిన క్రమశిక్ష ణను ప్రశంసించి, ఆయన విధుల పట్ల చూపిం చిన శ్రద్ధ అందరూ ఆదర్శంగా తీసుకోవాలని కమీషనర్ కొనియాడారు. అలాగే ఆయన చేసిన సేవలకు కృతజ్ఞతలు తెలుపుతూ.. పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ నందన్, ఎస్ఈ రామ్మోహన్, డిప్యూటీ కమీషనర్ చెన్నుడు, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య, ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు శీనయ్య, చక్రపాణి, కే.వి.శేషయ్య కుటుంబ సభ్యులు, నగరపాలక సిబ్బంది పాల్గొన్నారు.

## పలువురు సీఐలకు డీఎస్పీలుగా పదోన్నతి

### ఉత్తర్వులు జారీ చేసిన డీజీపీ

**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్లోని పలువురికి డీఎస్పీలుగా పదోన్నతి కల్పిస్తూ డీజీపీ ద్వారకా తిరుమలరావు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. 155 మంది సీఐలకు పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా వారిని పలువురు అభినందించారు.

## న్యూ ఇయర్ వేడుకలకు దూరంగా వేమిరెడ్డి దంపతులు



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** మాజీ ప్రధానమంత్రి దివంగత మన్మోహన్‌సింగ్ డిసెంబర్ 26న స్వర్గస్థులయ్యారు. మన్మోహన్‌సింగ్ మరణాన్ని చింతిస్తూ 2024 డిసెంబర్ 26 నుంచి 2025 జనవరి 1 వరకు భారత ప్రభుత్వం సంతాప దినాలుగా ప్రకటించింది. మాజీ ప్రధాని మరణానికి సంతాప సూచకంగా పార్టీ ఆదేశాల మేరకు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి నూతన సంవత్సర వేడుకలకు దూరంగా ఉంటారు. అలాగే జనవరి 1న వేమిరెడ్డి దంపతులు అందుబాటులో ఉండరు. కావున టీడీపీ నాయకులు, కార్యకర్తలు గమనించాలని ఎంపీ కార్యాలయం ప్రకటనలో తెలియజేసింది.

# ఘనంగా చిల్డ్రన్స్ ఫన్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ప్రారంభం



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నగరంలోని స్థానిక వైఎంసీఏ గ్రౌండ్‌లో మంగళవారం సాయంత్రం చిల్డ్రన్స్ ఫన్ ఫెయిర్ ఎగ్జిబిషన్‌ను మాజీ మేయర్ తెలుగుదేశం పార్టీ నాయకులు నంది మండలం భానుశ్రీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాబోయే సెలవులను దృష్టిలో ఉంచుకొని చిన్నారులు, పెద్దలు మహిళలకు ఎంత ఆహ్లాదాన్ని కలిగించేలా ఈ ఫన్ ఫెయిర్‌ను రూపొందించారన్నారు. లండన్ సిటీ సెట్టింగ్ ప్రత్యేక ఆకర్షనతో బాటు చిన్నపిల్లలు, మహిళలు ఎంజాయ్ చేసే జెయింట్ వీల్, మేరీ కొలంబస్, డ్రాగన్ ట్రైన్, కప్ అండ్ సాసర్, టోరా టోరా, బేబీ ట్రైన్, చిల్డ్రన్స్ వాటర్ బోటింగ్ వంటి రైడ్స్, నోరూరించే ఫుడ్ ఐటమ్స్, గృహోపకరణ వస్తువుల స్టాల్స్, ఎన్నో.. ఎన్నెన్నో ఏర్పాటు చేశామన్నారు. మహిళలకు సంబంధించి షాపింగ్ చేసేందుకు అనేక దుకాణాలను ఏర్పాటు చేశారన్నారు. వారికి అవసరమైన అన్ని వస్తువులు ఇక్కడ దొరుకుతాయన్నారు. ఆహ్లాదంతోపాటు మరోవైపు మంచి రుచికరమైన ఆహారాన్ని అందించేందుకు ఫుడ్ కోర్టలను కూడా ఏర్పాటు చేశారన్నారు. జిల్లా ప్రజలు చిల్డ్రన్స్ ఫన్ ఫెయిర్ ఎగ్జిబిషన్‌ను విజయవంతం చేయాలని ఆకాంక్షించారు. సమావేశంలో నిర్వాహకులు రాజారెడ్డి, బాబు, టిడిపి నేత రియాజ్ పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి బీజేపీ అధ్యక్షులుగా ఆర్.హరీష్ రెడ్డి : కోలా ఆనంద్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** బీజేపీ రాష్ట్ర కమిటీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి ఆదేశాలు రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ సూచనలతో శ్రీకాళహస్తి పట్టణ పార్టీ సర్వ సభ్య సమావేశంను పట్టణ నాయకులు గరికపాటి రమేష్ బాబు అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పట్టణ పార్టీ అధ్యక్షులుగా రాఘవనాయుడు కుప్పం హరీష్ రెడ్డిని పట్టణ నేతలు, కార్యకర్తలు, బూత్ కమిటీలు అధ్యక్షులు కలసి ఏకగ్రీవంగా హరీష్‌రెడ్డినీ ఎన్నుకున్నారు. దానికిముందు అధ్యక్షునిగా సొట్ట సుకుమార్ ప్రతిపా దించగా. చిలక రంగయ్య, పిల్లారి బత్తినయ్య హరీష్ రెడ్డిని అధ్యక్షులుగా బలపరిచారు. తదుపరి పట్టణ ఎన్నికల అధికారి మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, పట్టణ సమావేశానికి వచ్చిన నాయకులు, కార్యకర్తలు, బూత్ కమిటీలు అధ్యక్షులతో కలిపి సుమారుగా 120 మంది కార్యకర్తల, నేతల యొక్క ఏక అభిప్రాయ సేకరణతో పట్టణ పార్టీ అధ్యక్షులుగా రాఘనాయుడు కుప్పం హరీష్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దానికి ముందే పాత మండల పార్టీ కమిటీని పూర్తిగా రద్దు చేస్తూ కొత్త కమిటీ అధ్యక్షులుగా కార్యకలాపాలు ఈ రోజు నుంచి పరిగణలోకి వస్తుందని సభ తీర్మానించడం జరిగిందని ఎన్నికల అధికారి మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సభ్యులు కండ్రిగ ఉమ, గరికపాటి రమేష్ బాబు, మహిళా మోర్చా చాగనం శైలజ, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి గోపాల్, ప్రజ్ఞాశ్రీ, రామ్ ఉమా సింగ్, ఓబీసీ సభ్యులు ఎస్వీ రమణ, నూతన అధ్యక్షులు ఆర్. హరీష్ రెడ్డి, చిలక రంగయ్య, జీవి అమర్నాథ్, కోనేటి అయ్యప్ప, పుణ్యం డిల్లీ కుమార్ రెడ్డి, సజ్జలు హరీష్, జ్ఞానగారి పోలయ్య, లింగాబత్తిన గోపాల్, గదిపాకుల యాతీష్, భరత నాయుడు, కటికం చెందు, శివా రెడ్డి, హరి, కనపర్తి రవి తేజ, నాని, సిద్దూ, సుబ్బు, పవన్, కామి వెంకట్రాయులు, కోలా మురళీ, ఇత్తడి మహేష్, ఇత్తడి కిరణ్, ప్రదీప్, సాయి పాల్గొన్నారు.

## ప్రజల కోసం పనిచేస్తేనే పదవులకు సార్థకత



(మొదటి పేజీ తరువాయి)

అన్యాయం జరిగిందన్నారు. మార్చిలోగా అర్హులను గుర్తించి వారికి ఇళ్ళు మంజూరు చేయాలని హౌసింగ్ అధికారులను ఆదేశించారు. సంక్రాంతిలోపు రోడ్ల ప్యాచ్ వర్కులు పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ శాఖ అధికారులను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. గత ఐదేళ్లలో గ్రామీణ రోడ్లపై తట్టెడు మట్టి వేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాలకు రోడ్లు, సురక్షిత తాగు నీరు తదితర మౌలిక సదుపాయాలు కల్పిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు ఆమె ధన్యవాదాలు తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలలో అమలవుతున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో నాశిరకం బియ్యం వినియోగిస్తున్నారని వస్తున్న ఫిర్యాదులపై విద్యా శాఖాధికారులను వివరణ కోరారు. సాగునీటి రంగానికి సంబంధించి రైతులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా చూడాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా పార్టీలకతీతంగా ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేయాలని ప్రజాప్రతినిధులకు దిశానిర్దేశం చేశారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి అధికారులను కోరారు. ఎంపీపీ గందల్ల శంకరరావు అధ్యక్షతన జరిగిన ఇందుకూరుపేట మండల సర్వసభ్య సమావేశంలో వైస్ ఎంపీపీలు మమత, జెడ్పీటీసీ జయలక్ష్మి, ఎంపీడీఓ నాగేంద్రబాబు, తహసిల్దారు కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఇళ్లను తొలగించం

(మొదటి పేజీ తరువాయి)



భూగర్భ డ్రైనేజీ, మంచినీటి వసతి సౌకర్యాలను తొందర్లోనే పూర్తి చేస్తామన్నారు. నగరంలోని సర్వేపల్లి కాలువ, జాఫర్ కాలువ గట్టులపై ఉన్న పేదల ఇళ్లను ఎటువంటి పరిస్థితుల్లో తొలగించమని, పేద ఇంటి నుండి ఈ స్థాయికి వచ్చిన తనకు వారి సాధకబాధలు పూర్తిగా తెలుసునన్నారు. కొందరు చేస్తున్న ఇటువంటి అసత్య ప్రచారాన్ని ఎవరూ నమ్మవద్దని ప్రజలను కోరారు.

### మైన్స్‌కు వీపీఆర్ అనుమతిస్తే చాలు..

## ప్రభుత్వ అనుమతి ఇచ్చినట్లే !



(మొదటి పేజీ తరువాయి)

మైన్స్ డీడీతో తాడో పేడో తేల్చుకునేందుకు సిద్ధమయ్యారు. అయితే జిల్లా గనులు, భూగర్భ శాఖ ఉప సంచాలకులు మాత్రం.. ఏఒక్క మైన్స్‌కు కూడా అనుమతి ఇవ్వలేదని, కేవలం బ్లాక్‌ను అన్‌బ్లాక్ చేశామని చెప్పారు. గూడూరు, సైదాపురం మండలాల నుంచి అనుమతి లేకుండా తరలిస్తున్న మైన్స్‌పై నోరు తెరిస్తే వారిపై దౌర్జన్యానికి మెన్స్ మాఫియా దిగుతోంది. జిల్లాలో మైన్స్ మాఫియా ఆగడాలు విపరీతంగా ఉన్నాయని మైన్స్ నమ్ముకొని కొన్ని వేల కుటుంబాలు ఆధారపడి ఉన్నాయి. అనుమతి ఇవ్వడంతో మిగతా మైన్స్ యజమానులు అప్పులతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారని, గత 8 నెలల నుండి తమ మైన్స్‌లను మూసివేయడంతో ఆత్మహత్యల శరణ్యం అంటున్నారు. తమ మైన్స్‌లకు అన్ని అనుమతులున్నా.. ఎందుకు పర్మిషన్ ఇవ్వడం లేదని కొంత మంది డీడీని నిలదీశారు. తెలుగుదేశం పార్టీ విజయం కోసం తమ చొక్కాలు చించుకొని పని చేశామని, అయితే అందుకు భిన్నంగా జరుగుతుందని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వంలో క్వార్జ్‌లను దోచుకున్న వారికి అనుమతులు ఇవ్వడంపై ప్రభుత్వంపై నమ్మకం సన్నగిల్లుతోందని పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో వేల కోట్లు దోచుకున్న వారి క్వార్జ్‌లకే అనుమతులు ఇచ్చి టీడీపీ ప్రభుత్వం కోసం కష్టపడ్డా.. మైన్స్‌కు మాత్రం అనుమతివ్వడం లేదని చెప్పారు. దీనిపై సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకొని వెళ్లేందుకు ప్రయత్నం చేస్తున్నామని పేర్కొన్నారు.

# ఏపీ అభివృద్ధి కోసమే ఎన్డీఏ ప్రభుత్వం పని చేస్తుంది

**బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సామంచి శ్రీనివాస్**




**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సామంచి శ్రీనివాస్ మాట్లాడారు. కూటమినామ సంవత్సర శుభాకాంక్షలు తెలియ జేస్తూ, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం ఎన్డీఏ ప్రభుత్వం తీసుకుంటున్న కీలక నిర్ణయాలను వివరించారు. ఏడు నెలల కాలంలో 11,000 కిలోమీటర్ల రోడ్లను గుంతల రహితంగా మార్చే లక్ష్యంతో ఎన్డీఏ ప్రభుత్వం పనిచేస్తుందనీ, ఇందుకోసం రూ.860 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. అదనంగా, గత ప్రభుత్వ కాలంలో చెల్లించాల్సిన రూ.1,070 కోట్ల బకాయిలను పరిష్కరించి, రోడ్ల అభివృద్ధికి మరింత నిధులు కేటాయించిందన్నారు. ఈ సంక్రాంతికి 11,000 కిలోమీటర్ల రోడ్లను పూర్తిచేసి ప్రజలకు నూతన రోడ్లపై ప్రయాణించే అవకాశాన్ని అందించడమే మా లక్ష్యమని పేర్కొన్నారు. గత ప్రభుత్వం కొన్ని ప్రత్యేక ప్రాంతాలకు మాత్రమే రోడ్లను నిర్మించగా, ఎన్డీఏ ప్రభుత్వం గ్రామాలనూ నగరాలకు అనుసంధానం చేయడం ద్వారా సమగ్ర అభివృద్ధి సాధిస్తోందన్నారు. గోదావరి, బనకచర్ల నదులను అనుసంధానం చేయడం ద్వారా కరువు, నీటి ఎద్దడిని నివారించేందుకు రూ.80వేల కోట్ల భారీ ప్రాజెక్టును కేంద్రం ప్రోత్సహిస్తోంది. ఈ ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్ నీటిసాధనానికి శాశ్వత పరిష్కారం కానుందని సామంచి శ్రీనివాస్ అన్నారు. గత ప్రభుత్వం ప్రజా ప్రయోజనాలను కాదని స్వార్ధ ప్రయోజనాలకు మాత్రమే పనిచేసిందని విమర్శించారు. ఇకనైనా వైసీపీ నాయకులు తమ తప్పులను తెలుసుకుని ప్రజల ప్రయోజనాల కోసం పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి యశ్వంత్ సింగ్, జిల్లా కార్యదర్శి దువ్వూరు పరశురామ్, కోవూరు నియోజకవర్గ ఇంచార్జ్ ఇండ్ల రాఘవయ్య, బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి హర్ష వర్ధన్, సీనియర్ నాయకులు జయచంద్ర, బాలకృష్ణ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా దువ్వూరు కళ్యాణ్ రెడ్డి జన్మదిన వేడుకలు



**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** ఇందుకూరుపేట మండలంలో స్థానిక యువ నేత దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి జన్మదిన వేడుకలు ముందస్తుగా అట్టహాసంగా జరిగాయి. జనవరి ఒకటో తేదీ నూతన సంవత్సరంతోపాటు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి జన్మదినం కావడం విశేషం. ఇందులో భాగంగా ముందు రోజు అభిమానులు ఆయన జన్మదిన వేడుకలు నిర్వహించారు. అలాగే మండలంలోని ప్రతి గవర్నమెంటు హైస్కూల్లో పిల్లలకు నిత్యవసర వస్తువులతో పాటు చాక్లెట్లు, వాటర్ బాటిల్స్ పలు ఫలహారాలతో ఒక బాక్స్ పంపిణీ చేశారు. మండలంలో సుమారు 4500 మంది విద్యార్థిని విద్యార్థులు ఉండగా హైస్కూల్లో ప్రతి పిల్లవాడికి ఆయన అభిమానులు జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ కిట్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని 4500 మంది పిల్లలు దువ్వూరు కళ్యాణ్ రెడ్డిని ఆశీర్వదించారు. సంతోషంతో నూతన సంవత్సర శుభాకాంక్షలు, జన్మదిన శుభాకాంక్షలు కూడా తెలియజేశారు. అలాగే స్కూల్లోని ఉపాధ్యాయులకు డైరీతోపాటు, వాటర్ బాటిల్, కిట్టు, మరిన్ని వస్తువులు పంపిణీ చేశారు. మునుపెన్నడు లేనివిధంగా ఇంతమంది పిల్లలకు పంపిణీపై కళ్యాణ్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని అభిమానులు కార్యక్రమాన్ని నిర్వహించడంపై ఆనందం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ గంపల సుబ్రహ్మణ్యం, అమ్మ హ్యాచరీ అధినేత, హాఛరీస్ అసోసియేషన్ ట్రెజరర్ దుగ్గా శంకర్ రెడ్డి, కొండూరు వెంకటరమణారెడ్డి, కృష్ణారెడ్డి, స్థానిక మండల బీజేపీ నేత కేతిరెడ్డి అవినాష్ రెడ్డి, దువ్వూరు కళ్యాణ్ రెడ్డి అనుచరులు పాల్గొన్నారు.

# రామలింగాపురం బీజేపీ మండల అధ్యక్షునిగా మదన్ సాయిరెడ్డి



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** రామ లింగాపురం మండల బీజేపీ కార్యాల యంలో నెల్లూరు జిల్లా ఎలక్షన్ కమిటీ ఏఆర్ఓ భాస్కర్ గౌడ్, మండల ఆర్వో యరబోలు రాజేష్ మండల ఎన్నిక కార్యక్రమాన్ని నిర్వహించి, కిరణ్ కుమార్ మద్దతు తెలుపగా బూత్ అధ్యక్షులు అందరి ఆమోదంతో అడపాల మదన్ సాయి రెడ్డిని ఏకగ్రీవంగా రామలింగపురం మండలం (1, 2, 12, 17, 18, 19) డివిజన్ల) అధ్యక్షునిగా ఎంపిక చేయడం జరిగింది. పై కార్యక్రమం లో జిల్లా అధ్యక్షుడు వంశీధర్ రెడ్డి, కార్యదర్శి చిలకా ప్రవీణ్ కుమార్, మండల ఇన్‌చార్జ్ దాసరి రాజేంద్రప్రసాద్, మాజీ మండలాధ్యక్షుడు చిలకపాటీ శ్రీనివాసుల, మహిళా మోర్చా అధ్యక్షురాలు కరణం సుభాషిని, చిలకల ప్రవీణారెడ్డి గంటా విజయశ్రీ, సుమతి, సుబ్బారావు మురళి రాధాకృష్ణారెడ్డి సునీల్ రెడ్డి నారాయణ, వినోద్ ముని సురేష్ లోకేష్, బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


## న్యాయ 'విధుల' బహిష్కరణ

**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** అనంతపురంకు చెందిన సీనియర్ న్యాయవాది వివి శేషాద్రిని వేధించి, పోలీస్ స్టేషన్లోనే న్యాయవాది గుండెపోటుతో మరణించటానికి కారణమైన అనంతపురం పోలీస్ స్టేషన్ సీఐ, ఎస్ఐల చర్యలను నిరసిస్తూ నెల్లూరు న్యాయవాదులు మంగళవారం కోర్టు విధులను బహిష్కరించారు. దీనితో నెల్లూరు నగరంలోని వివిధ కోర్టులో విచారణలు జరగక వాయిదాలు పడ్డాయి. న్యాయవాదుల కోర్టు విధుల బహిష్కరణ కార్యక్రమాన్ని న్యాయవాదులు పర్యవేక్షించారు. కాగా న్యాయవాది మరణానికి కారకులైన పోలీస్ సీఐ, ఎస్ఐలపై హత్య కేసు నమోదు చేయాలని రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు వేనాటి చంద్ర శేఖర్ రెడ్డి తదితరులు డిమాండ్ చేశారు.

## ఎమ్మెల్యే కాకర్ల పాలనలో రోడ్లకు మహర్దత

**కలిగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పరిపాలనలో నియోజకవర్గంలోని 8 మండలాల్లో దెబ్బతిన్న రోడ్లకు మహర్దశ పట్టనుంది. ఇప్పటికే కొండాపురం- కావలి రోడ్డు పూర్తిగా దెబ్బతిని ప్రయాణానికి ఇబ్బందికరంగా పరిణమించిన సమయంలో ఎమ్మెల్యే రూ.20 లక్షల నిధులు కేటాయించి ఆ రోడ్డును సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. నూతన సంవత్సరం సంక్రాంతి పండుగ శుభ సందర్భంగా పలు ప్రదేశాల నుండి స్వగ్రామాలకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు ఉండకుండా ఉండాలనేటువంటి సదుద్దేశంతో నియోజకవర్గంలో ఉన్న ఎనిమిది మండలాల్లో రోడ్లను శరవేగంగా ఆయన మరమతులు చేస్తున్నారు. దీంతో కాకర్ల మార్కు పరిపాలనకు శ్రీకారం చుట్టినట్టు అయిందని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## కొండ్లపూడి, దేవరపాలెం గ్రామాల్లో ఫించన్లు పంపిణీ



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నెల్లూరు రూరల్ మండలం నందు ఫించన్లు పంపిణీ కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ మేరకు నెల్లూరు రూరల్ మండలం ఎంపీడీవో వి.శైలేంద్ర కుమార్ మాట్లాడుతూ.. నెల్లూరు రూరల్ మండలంలోని 18 గ్రామ పంచాయతీలో ఫించన్లు పంపిణీ జరిగిందని, మొత్తం 5899 పెన్షన్లు లకు గాను మధ్యాహ్నం 2.00 గంటల వరకు 94 శాతం పూర్తి చేసినట్లు, ఈ రోజు సాయంత్రానికి 100 శాతం పూర్తి చేస్తామని తెలియచేసినారు. ఎంపీడీవో వి.శైలేంద్ర కుమార్ కొండ్లపూడి, దేవరపాలెం గ్రామ పంచాయితీలో ఫించన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవరపాలెం కొండ్లపూడి పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు, పెన్షన్ దారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బోధనోపకరణాలతో బోధించాలి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** విద్యార్థులకు ఉపాధ్యాయులు బోధన ప్రణాళిక బోధనోపకరణాలతో బోధించాలని ఎంఈఓ మస్తాన్వలి పేర్కొన్నారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కుర్రపల్లి పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. అన్ని తరగతుల విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరి శీలించారు. బోధన ప్రణాళికలను పరిశీలిస్తూ బోధన ప్రణాళికలు, బోధనోపకరణలతో విద్యార్థులకు బోధన చేయడం వలన మనం చెప్పే విషయాన్ని వాళ్లు త్వరగా అర్థం చేసుకొని గ్రహిస్తారని తెలి యజేశారు. రాగి జావ పరిశీలించి సంతృప్తి చెందిన మండల విద్యాశాఖ అధికారి వారు విద్యార్థులతో కలిసి రాగి జావ సేవించారు. పాఠశాల యొక్క ఉపా ధ్యాయుల, విద్యార్థుల, మధ్యాహ్న భోజన నిర్వాహకులకు, ఆయా అటెం డెన్స్ రిజిస్టర్స్, మధ్యాహ్న భోజన చిక్కి, గుడ్ల రిజిస్టర్స్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని షైన భాను పాల్గొన్నారు.



కొండ్లపూడి గ్రామ పంచాయతీ పరిధిలోని..

# నాయి బ్రాహ్మణ కాలనీలో రోడ్లు ఏర్పాటు చేయండి




## నాయి బ్రాహ్మణ రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ నేతల వినతి

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా రూరల్ మండలం కొండ్లపూడి గ్రామ పంచాయతీలోని నాయి బ్రాహ్మణ కాలని వాసులు సుమారు 200 ఇళ్ళు ఉండగా, 600 మందికి ఇంటి నివేశ స్థలాలను అనాడు కేంద్రంలో మంత్రిగా వున్న ముప్పవరపు వెంకయ్యనాయుడు చొరవ తీసుకొని ఆ గ్రామంలో ఇంటి స్థలాలను మంజూరు చేయించారు. ప్రభుత్వ భూమిలోని సర్వే నం. 179, 180, 181ఎ, 182లో లేఅవుట్ లు ఏర్పాటు చేసి 600 మందికి ఇంటి స్థలాలకు సంబంధించి పట్టాలు కూడా ఇవ్వడం జరిగిందని అసోసియేషన్ అధ్యక్షులు కె.వీరరాఘవులు తెలిపారు. పిఎంఎవై - హెచ్ ఎఫ్ఏ (యూ) ద్వారా బిఎల్ సి ఇళ్ళ నిర్మాణం కూడా జరుగుతుందన్నారు. అందులోని 30 కుటుంబాలు కాపురముంటన్నారని, 200 ఇళ్ళ కట్టుబడి జరుగుతుందన్నారు. కాలనీలో రోడ్ల సదుపాయం లేక అంత బురదమయం అయిందని మట్టి రోడ్లు అయినందువలన గుంతలు ఎక్కువగా ఏర్పడి వర్షాలు కురిస్తే నడిచేందుకు కూడా వీలులేకుండా వుందని ఆ కాలనీలో వుండే కుటుంబాలు రాకపోకలకు అనేక ఇబ్బందులు పడుతున్నామని వీర రాఘవులతో పాటు ఆ కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటుపాలకులు అటు అధికారులు తమ యందు దయవుంచి ఈ నాయి బ్రాహ్మణ కాలనీలో 40 అడుగులు, లేదా 30 అడుగుల సీసీ రోడ్ల నిర్మాణం చేయించగలరని వారు కోరుతున్నారు. ఇదే విషయం మీద కలెక్టర్ ను కలవడం కూడా జరిగిందన్నారు. కలెక్టర్‌ను కలసి వినతి పత్రం సమర్పించిన వారిలో రాఘవులతో పాటు సుజాత, సునీత, ఆర్ పద్మ, బుజ్జమ్మ, రమేష్, చంద్రశేఖర్ తదితరులు వున్నారు.

# దగదర్తి మండలంలో కృషి విజ్ఞాన కేంద్రం ఏర్పాటు చేయాలి

## బిజేపీ నేత డాక్టర్ ఒంటేరు మహేంద్ర యాదవ్




**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** రైతులకు వ్యవసాయంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని మరియు నూతన వంగడాలను అందించడం లో ముఖ్య పాత్ర పోషిస్తున్న కృషి విజ్ఞాన కేంద్రాన్ని (farmer science centre) అల్లూరు, దగదర్తి, బోగోలు, బుచ్చి, కొడవలూరు మండలాల రైతులకు దగదర్తి కేంద్రంగా ఏర్పాటు చేయాలని బీజేపీ జిల్లా యువ నాయకులు డాక్టర్ మహేంద్ర యాదవ్ రాష్ట మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్‌కి లేఖ రాశారు. దగదర్తి మండలం మిగతా మండలాలకు సమాన దూరంలో ఉందని.. పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతం అని, త్వరలో విమానాశ్రయం ఏర్పాటు పూర్తి అయ్యి అంతర్జాతీయ ఎగుమతులు-దిగుమతులు పెరుగుతాయని.. ఈ ప్రాంతంలో రైతులకు మెరుగైన సాంకేతిక పరిజ్ఞానాన్ని మరియు అందుబాటులోకి తెచ్చి నూతన వ్యవసాయ విధానాలను పరిచయం చేసే కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) ఏర్పాటు చేయాలని డాక్టర్ మహేంద్ర యాదవ్ కోరారు.. దీని ఏర్పాటు కు కృషి చేయాలని రాష్ట వ్యవసాయ శాఖ మంత్రి కొలుసు పార్థసారథిని త్వరలో కలిసి చర్చించనున్నట్లు తెలిపారు.

# ఠాగూర్ పాఠశాలలో రంగవల్లుల పోటీలు




**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన ఏఎస్ పేటలోని ఠాగూర్ పాఠశాలలో ముందస్తుగా సంక్రాంతి రంగవల్లుల పోటీలను అంగరంగ వైభవంగా మంగళవారం నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ సిహెచ్ వెంకటరమణారెడ్డి ప్రధానోపాధ్యాయులు కె.దొరస్వామిరెడ్డిల ఆధ్వర్యంలో రంగవల్లుల పోటీలను విద్యార్థినులకు నిర్వహించారు. ఈ పోటీలలో మొత్తం 87మంది విద్యార్థినులు పాల్గొన్నారు అనంతరం బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఎస్ పేటలోని కెనరా బ్యాంకు మేనేజర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. రంగవల్లుల పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ప్రథమ స్థానంలో పదో తరగతికి చెందిన జి.తేజశ్రీ సాధించారు. ద్వితీయ బహుమతి 8వ తరగతి చెందిన సిహెచ్ హారిక ఆరో తరగతికి చెందిన సిహెచ్ లక్ష్మీ ప్రణతి తృతీయ బహుమతిని అందజేశారు. అలాగే 10వ తరగతి చెందిన ఎస్‌డి సోఫియా ముస్లిం మైనారిటీ బహుమతిని పొందడం జరిగింది. రంగవల్లుల పోటీలలో పాల్గొన్న 87 మంది విద్యార్థులలో 17 మంది విద్యార్థులు ముస్లిం కేటగిరీకి చెందిన వారు పాల్గొనడం సంతోషించదగ్గ విషయమని తెలిపారు. అలాగే రంగవల్లుల పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా మేనేజర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. సంస్కృతి సాంప్రదాయాలను మరచిపోకుండా ప్రతి ఏడాది ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో హర్షించదగ్గ విషయమని యాజమాన్యాన్ని కొనియాడారు. చదువుతోపాటు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం మంచిదని పేర్కొన్నారు. అలాగే మేనేజర్ వెంకటేశ్వర్లను పాఠశాల యాజమాన్యం సిహెచ్ రమణారెడ్డి కే.దొరసామిరెడ్డిలు శాలువా కప్పి ఓకే అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ శాశ్వత సభ్యత్వాలు తీసుకున్న నాయకులు



**కావలి, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించాలని ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యమంత్రి ఆదేశానుసారంగా నెల్లూరు జిల్లా కావలి పట్టణంలో కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కావలి పట్టణం, నియోజకవర్గము సభ్యత్వంలో ముందు స్థాయిలో ఉందని తెలిపారు. అలాగే సోమవారం కావలి పట్టణానికి చెందిన ప్రముఖులు డాక్టర్ ప్రభాకర్ నాయుడు, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అలేఖ్య, శ్రీకాంత్ అలాగే గాదంశెట్టి మారుతి తదితరులు కావలి ఎమ్మెల్యే ద్వారా తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వాన్ని తీసుకున్నారు. అనంతరం ఆ పత్రాన్ని వారికి అందజేశారు.

## శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం, దుర్గామిట్ట



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నూతన సంవత్సర 2025 క్యాలెండర్‌ను మంగళవారం అమ్మవారి దేవస్థానంలో టీడీపీ నేత కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి ఆవిష్కరించారు. నూతన సంవత్సరంలో అందరూ సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో తులతూగాలని తెలిపారు. పై కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ చెక్కా అహల్య, ఎక్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారని సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి తెలిపారు.

## సర్పంచ్ పై రహస్య విచారణ



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని మొదటి గ్రామపంచాయతీ సర్పంచ్ విడవలూరు నిర్మలమ్మపై కావలి డీఎల్‌పీఓ మాధవిలత మంగళవారం విచారణ చేపట్టారు. అయితే విచారణ సమయంలో ఎలాంటి సమాచారం లేకుండా సర్పంచ్ వార్డు సభ్యులు మాత్రమే పంచాయతీ కార్యాలయంలోకి పిలిపించుకొని తలుపులు వేసుకొని మరి రహస్యంగా విచారం చేపట్టడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. విచారణ సమయంలో సర్పంచ్ విడవలూరు నిర్మలమ్మ, ఉపసర్పంచ్ శరత్ వర్గాల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుని తోపులాట వరకు వెళ్లినట్టు సమాచారం. ఈ సమయంలో కలుగ చేసుకున్న డీఎల్‌పీఓ మాధవిలత విచారణ సమయంలో ఇలాంటి చర్యలు చేస్తే తగదని హెచ్చరించారు. అనంతరం డిఎల్పిఓ మాధవి లత మాట్లాడుతూ.. ముదివర్తి సర్పంచ్ నిర్మలమ్మ ఉప సర్పంచ్, సభ్యులకు తెలియకుండా తీర్మానాలను ఆమోదించకుండానే పనులకు ప్రతిపాదనను పంపించడం జరుగుతుందని, దీనివల్ల పంచాయతీ నిధులు దుర్వినియోగం అవుతున్నట్లు వార్డు సభ్యులు తమకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. దీనిపై విచారణ చేపట్టి ఈ నివేదికలు జిల్లా ఉన్నతాధికారులకు పంపించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి మస్తాన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# కరెంటు చార్జీల మీద ధర్నాలు చేపట్టడం విడ్డూరం ఉంది

- విద్యుత్ చార్జీల పెంపునకు కారణం జగన్ రెడ్డి విధానాలే
- చంద్రబాబు సహకారంతో అభివృద్ధి, సంక్షేమం ఎజెండాగా ముందుకు వెళుతున్నాం
- సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో వెల్లడించిన కావలి ఎమ్మెల్యే



**కావలి, మేజర్‌న్యూస్ :** వైసీపీ నాయకులు కరెంటు చార్జీల మీద ధర్నాలు చేపట్టడం విడ్డూరంగా ఉందని కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం కావలి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. 17 మంది లబ్ధిదారులకు సంబందించిన 12,67,723 చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మిగులు విద్యుత్‌తో పాలన ప్రారంభించి, వనరులను సద్వినియోగం చేసుకోలేక అవినీతి, కక్షసాధింపు విధానాలతో పాలన చేపట్టి జగన్ రెడ్డి విద్యుత్ చార్జీల పెంపుకు కారణమయ్యాడు. గత 5 ఏళ్ల వైసీపీ పాలనలో 10సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై రూ.32వేల కోట్లు భారం మోపారు. చట్టవిరుద్ధంగా పీపీఏలను రద్దు చేయడం వల్ల 7వేల మెగావాట్లు తక్కువ రేటుకు వచ్చే విద్యుత్ ఉత్పత్తి కొల్పోవడం జరిగింది. విద్యుత్ సంస్థలపై 49 వేల కోట్లకు పైగా అప్పు చేసినా ఒక కొత్త విద్యుత్ ప్లాంటును నిర్మించలేదు. నిర్మాణం పూర్తి అయి విద్యుత్ ఉత్పత్తికి సిద్ధంగా ఉన్న కృష్ణపట్నం, వీటీపీఎస్‌లను సకాలంలో ప్రారంభించలేదు. దీన్ని కారణంగా చూపి విద్యుత్ కొరతను కావాలని సృష్టించి కమిషన్ల కోసం బహిరంగ మార్కెట్లో అధిక రేట్లకు విద్యుత్ను కొనుగోలు చేయడం వల్ల రూ.2700 కోట్లు నష్టం వచ్చింది. ట్రాన్స్ ఫార్మర్లు, స్మార్ట్ మీటర్లు లాంటి విద్యుత్ పరికరాలను కమిషన్లకోసం అధికరేట్లకు కొనుగోలు చేయడం వల్ల వేల కోట్ల నష్టం వచ్చింది. ఇలా జగనే విద్యుత్ చార్జీలు పెంచి ఆయనే ధర్నాలు చేయడం ప్రజలను మోసగించడమేనన్నారు. నేడు రాష్ట్రంలో 20వేల మెగా వాట్ల విద్యుత్ సామర్థ్యం గల విద్యుత్ ప్లాంట్లు చంద్రబాబు పాలనలో నిర్మించినవేనన్నారు. అందువల్లనే రైతులకు ఉచిత విద్యుత్ ఇవ్వగలుగుతున్నామన్నారు. అలాగే ఎస్సీ, ఎస్టీ, కొన్ని బీసీ కులవృత్తిదారులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇవ్వగలుగుతున్నామన్నారు. ఆక్వా రైతులకు రూ.1.50కే యూనిట్ విద్యుత్ ఇవ్వగలుగుతున్నామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తున్నారని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి ప్రధాత చంద్రబాబు సహకారంతో అభివృద్ధి, సంక్షేమం ఎజెండాగా నియోజకవర్గం ముందుకు పోతుందని తెలిపారు. రామాయపట్నం పోర్టు పరిధిలో బిపిసిఎల్ ఆయిల్ రిఫైనరీ చంద్రబాబు కృషికి నిదర్శనమన్నారు. నెల్లూరు ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్‌కు మిగతా భూసేకరణ కూడా మొదలయ్యిందన్నారు. అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే నియోజకవర్గానికి సంబందించి రూ.98,05,388 సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశామని అన్నారు. నమోదు చేసుకున్న నెల రోజుల్లోనే సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందిస్తున్న ఘనత టిడిపి ప్రభుత్వానిదన్నారు. ఎన్టిఆర్ వైద్య సేవ కింద అందుబాటులోకి రాని వైద్య ఖర్చులు సీఎం సహాయనిధి ద్వారా లబ్ధిదారులకు అందజేస్తున్నామని తెలిపారు. సీఎం చంద్రబాబు సహకారంతో కావలి నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందబోతుందన్నారు. ఈ 2024 వ సంవత్సరం రాష్ట్రంలో అరాచక పాలనను అంతమొందించిందని, ఎమ్మెల్యేగా నేను గెలిచిన సంవత్సరం అని, ఇది ఎప్పటికీ గుర్తుండిపోతుందని అన్నారు. నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ టిడిపి అధ్యక్షులు గుత్తికొండ కిషోర్, చిలకపాటి శ్రీనివాసులు,గుర్రం సునీల్, కేతిరెడ్డి విష్ణుతేజ రెడ్డి, యర్రం వెంకటేశ్వర్లు రెడ్డి, అరుణమ్మ, సురేష్, శ్రీనివాసులు రెడ్డి, పనిగల రవి, ఆలపాక రవి, తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ డైరెక్టర్‌ని కలిసిన శేషం సుదర్శన్



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా ఎస్సీ సాంఘిక సంక్షేమ, సాధికారిత డిప్యూటీ డైరెక్టర్ శోభారాణిని మంగళవారం నెల్లూరు, దర్గామిట్ట నందు వారి కార్యాలయంలో జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కమిటీ మాజీ సభ్యులు శేషం సుదర్శన్ కొప్పాల రఘు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఈనెల సాంఘిక సంక్షేమ, సాధికారత అధికారి పత్రిక ప్రకటన తేదీ 26, 31 వరకు అనగా 5 రోజులు సమయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎస్సీ కులగణాల సోషల్ ఆడిట్ దృష్ట్యా ప్రతి గ్రామ సచివాలయాల నందు ఎస్సీ జాబితా అభ్యంతరాలపై ఫిర్యాదులు చేయాలని ఇందుకు సంబంధించిన విఆర్వో స్థాయి అధికారులు అందుబాటులో ఉంటారని ఈ విషయమై గ్రామ స్థాయి ఎస్సీ ప్రజలకు సరైన అవగాహన లేకపోవడం పట్ల నాటికి ఎస్సీ జాబితాలో లోపాలను గుర్తించే సమయం లేదని ఇందుకు సంబంధించి గ్రామ సచివాలయ సిబ్బంది వీఆర్వోలు కలిసి ముందస్తు ఎస్సీ కాలనీలలో దండోర వేయించాలని సూచించారు. అదేవిధంగా అధికారులు ఆ గ్రామాల్లో ఉన్న కాలనీలను సందర్శించి ఎస్సీ కులగణాల సోషల్ ఆడిట్ పై, వన్ మ్యాన్ కమిషన్ రాకపై అవగాహన కల్పించి వారి అభ్యంతరాలను ఫిర్యాదుల రూపంలో స్వీకరించాలని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నియమించిన షెడ్యూల్ కులాల వర్గీకరణ వన్ మ్యాన్ కమిషన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా జనవరి 3, 4న నెల్లూరుకు రాకపై జిల్లాలో ఉన్న ఎస్సీ కుల సంఘాల ప్రతినిధులు, సంస్థలు, అసోసియేషన్లు నాయకులతో ముందస్తు సమావేశం ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శేషం సుదర్శన్ వెంట రవి, కిషోర్, శైలజ, ఇందిరమ్మలు పాల్గొన్నారు.

## బ్రహ్మదేవిలో సామాజిక భద్రత పింఛన్లు పంపిణీ

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఒకరోజు ముందుగానే ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించింది. మంగళవారం బ్రహ్మదేవి గ్రామపంచాయతీలో అధికార పార్టీ నాయకులు ఈ పింఛన్లు లబ్ధిదారులకు ఇవ్వడం జరిగింది. తిరుపతి పార్లమెంటు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ గౌరవాధ్యక్షులు కొత్తపల్లి రమేష్ కుమార్ ఆధ్వర్యంలో అధికారులు ఈ కార్యక్రమాన్ని చేశారు. ఇంటింటికి వెళ్లి పింఛన్లు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నూతన సంవత్సర శుభాకాంక్షలు : ఎమ్మెల్యే కావ్య



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణం ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత కావలి ఎమ్మెల్యే కావలి అభివృద్ధి పరంగా సరే వేగంతో దూసుకుపోతున్నారు. అలాగే కావలి పట్టణ ప్రజలను కాపు కాసేందుకు పట్టణ ప్రజలు ఒక మంచి అవకాశాన్ని నాకు కల్పించారని ఈ అవకాశాన్ని నేను సద్వినియోగం చేసుకుంటానని తెలిపారు. అలాగే కావలి పట్టణ, నియోజకవర్గ ప్రజలకు రైతులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే సంక్రాంతి పండుగ సందర్భంగా కుటుంబ సభ్యులు పండుగను సుఖ, సంతోషాలతో కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని తెలుపుతూ నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

## ఆదరణ కేంద్రానికి ప్రేమకుమారి వితరణ




**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం ముంగమూరు భవాని ఎడ్యుకేషనల్ సొసైటి ఆదరణ కేంద్రంలోని అనాధలకు లింగసముద్రం మండలం వీరరాఘవుని కోట వాస్తవ్యులు మందా ప్రేమకుమారి 20వేలు విలువైన బియ్యం, అందరికి పాదరక్షలు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రేమకుమారి మాట్లాడుతూ.. ఆదరణ కేంద్రంలో వారికి సహాయం చేయాలనే ఆలోచన ఎప్పటి నుంచో ఉందని ఈరోజు ఆదరణ కేంద్రంలో వారిని చూచి మనసు చలించి పోయిందని తనవంతు సహాయం చేశానని ఆదరణ కేంద్రం నిర్వహిస్తున్న సింహాద్రి భవానిలకు కృతఘ్నతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రేమకుమారి తండ్రి చెరుకూరి ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు : మాజీ ఎమ్మెల్యే



**కావలి, మేజర్‌న్యూస్ :** మాజీ ఎమ్మెల్యే రామ్ రెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కావలి పట్టణ మరియు నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ప్రజలు, రైతులు సుఖసంతోషాలతో నూతన సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా పాత 2024 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ, నూతన సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ ప్రజలకు మంచి ఆరోగ్యం కలుగు చేయాలని సుఖ సంతోషాలతో సంక్రాంతి పండుగ కుటుంబ సమేతంగా జరుపుకోవాలని, పట్టణ ప్రజలకు మంచి జరగాలని దేవుని ప్రార్థిస్తూ నూతన సంవత్సరం, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

## నందవరంలో నూతన సంవత్సర వేడుకలు



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలంలోని నందవరం ఆదర్శ పాఠశాలలో మంగళవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులచే కేకును కట్ చేసి హ్యాపీ న్యూ ఇయర్ అంటూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం స్వీట్లు పంచి పెట్టుకున్నారు. ఆ తర్వాత నృత్యాలతో ఆనందోత్సాహాన్ని పంచుకున్నారు. ఈ తరుణంలో ఉపాధ్యాయులు విద్య పట్ల విద్యార్థులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ప్రతి ఒక్క విద్యార్థి విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సాగాలని సూచించారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండి విద్య పట్ల శ్రద్ధచూపి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలంటూ గుర్తు చేశారు.

కలివెలపాలెం, మాదరాజుగూడూరు..

# గ్రామాలలో పొలం పిలుస్తోంది




**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలం కలివెలపాలెం, మాదరాజుగూడూరు గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు సహాయ వ్యవసాయ సంచాలకులు ఎన్.శ్రీనివాసులు రైతులతో మాట్లాడుతూ.. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం ద్వారా పంట బీమా చేసుకోవాలని, బీమా నమోదు చేసుకోవడానికి రైతు సేవా కేంద్రాన్ని లేదా కామన్ సర్వీస్ సెంటర్‌ను సంప్రదించి ఒక ఎకరం వరి పంటకు 168 రూపాయలు ప్రీమియం చెల్లించి పంట బీమా చేసుకున్నట్లయితే రూ.42వేల రూపాయలు బీమా సౌకర్యం కల్పించబడునని తెలియజేశారు. బ్యాంకు నందు పంట రుణాలు తీసుకునే రైతులు బ్యాంకులోనే పంట బీమా చేయబడుతుందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. మండల వ్యవసాయాధికారి ఎస్.వి నాగమోహన్ మాట్లాడుతూ.. విచక్షణ రహితంగా రసాయన ఎరువులు వాడడం వలన పంట ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా సాగు ఖర్చు పెరుగుతుందని కావున సిఫార్సు చేసిన మోతాదులోనే రసాయన ఎరువులు వాడాలని తెలియజేశారు. వరిలో రెండవ దఫాలో నానో యూరియా ఉపయోగించడం వలన పోషక లభ్యత పెరగడమే కాకుండా రైతులకు ఖర్చు శ్రమ తగ్గుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు అభిలాష్, ధర్మతేజ, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మర్రిపాడు మండలంలో పింఛన్ల పంపిణీ



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలంలో మంగళవారం పింఛన్ల పంపిణీ సజావుగా సాగింది. మండలంలోని అన్ని గ్రామంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సూచనల మేరకు ఉదయం 6 గంటలకు గ్రామ సచివాలయ ఉద్యోగులు, తెలుగుదేశం పార్టీ నాయకులు సంయుక్తంగా కలిసి పింఛన్లు పంపిణీ చేశారు. పడమటి నాయుడు పల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పడచల శ్రీనివాసులు యాదవ్ చేతుల మీదగా నగదును పింఛన్దారులకు అందజేశారు. అనంతరం టిడిపి నాయకులు పడచల శ్రీనివాసులు యాదవ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికలలో ఇచ్చినటువంటి హామీలను అమలు చేస్తున్నారన్నారు. ఈ మేరకు ఎన్టీఆర్ సామాజిక భరోసా పెన్షన్ లను 4000 రూపాయలకు పెంచి ప్రతినెలా 1వ తేదీన లబ్దిదారుల ఇంటికి వెళ్లి నగదు పంపిణీ చేస్తున్నామన్నారు. ఒకటవ తేదీ సెలవు దినం కావడంతో ఒకరోజు ముందుగానే పింఛన్లు పంపిణీ చేయడం తో దీంతో ఆయా లబ్దిదారుల్లో ఆనందోత్సాహాలు కనిపిస్తున్నాయన్నారు. రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజలు సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. ఆత్మకూరు నియోజవర్గంలో రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్ని గ్రామాలలో సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ, సచివాలయ అధికారులు పాల్గొన్నారు.

## సంతోషాకరమైన వేడుకలు జరుపుకోవాలి : సీఐ

పలమనేరు, మేజర్‌న్యూస్: పలమనేరు మండలంలో అడుగడుగునా డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తాం. మద్యం తాగి వాహనాలతో రోడ్ల మీదికి ఎట్టి పరిస్థితుల్లోనూ రాకండి. అర్ధరాత్రి ఆరుబ యట వేడుకలకు అనుమ తులు లేవు.ఎక్కువ మంది వ్యక్తులు గుమ్మిగూడటం నిషేధం అని మరిచిపోకండి. ఆరుబయట ప్రదేశాలలో డిజేలు, ఎక్కువ శబ్దాన్ని ఇచ్చే సౌండ్ సిస్టంలను విని యోగించకండి. గుంపులు, గుంపులుగా చేరి రోడ్లపై కేకలు వేస్తూ అల్లరి చేయడం, కేకలు పెడుతూ వాహ నాలపై తిరగడం మండలంలో పూర్తిగా నిషేదం. మండలంలో పోలీస్ గస్తీ ముమ్మరంగా ఉంటుంది. అనవసరంగా నూతన సంవత్సర వేళ కొత్త చిక్కులు కొని తెచ్చుకోకండి.అల్లర్లకు పాల్పడితే అస్సలు ఉపేక్షించం. చర్యలు తీవ్రంగా ఉంటాయి. మరిచిపోకండి. మీ..పిల్లల కదలికల పట్ల తల్లిదండ్రులు బాధ్యతగా దృష్టి పెట్టండి మీ పిల్లల భవిష్యత్తు మీ చేతిలోనే ఉంటుందని మరువకండి మన ఆనందం శాశ్వతం కావాలి.. కానీ.. క్షణికానందం కోసం కాదని అర్బన్ సీఐ నరసింహారాజు, ఎస్సై స్వర్ణ తేజ తెలిపారు.

## ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**తిరుపతి రూరల్, మేజర్ న్యూస్ :** స్థానిక బైరాగి పట్టీడ రెడ్డి సంఘం కార్యాలయం నందు మంగళవారం రెడ్డి సంఘం క్యాలెండర్ ఆవిష్క రణ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ తాతిరెడ్డి రామకృష్ణారెడ్డి వారు విచ్చేసి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో ఉన్న అన్ని కులాల సంబంధించినటువంటి తల్లిదండ్రులు లేని పిల్లలకు ఉచిత విద్య వసతి సదుపాయం కల్పి కల్పించడానికి ప్రైవేట్ స్కూల్స్ యాజ మాన్యం ముందుండి ఈ బృహంతర కార్యక్రమానికి శ్రీకారం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ దండు ధర్మారెడ్డి యజమానాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ స్కూల్స్ అధినేతలు రెడ్డివారి శ్రీధర్ రెడ్డి, ఓం ప్రకాష్ రెడ్డి, కాంట్రాక్టర్ నమిలను ప్రసాదరెడ్డి అన్నమయ్య జిల్లా బిసి జనరల్ సెక్రెటరీ అనగానే రెడ్డప్ప ఈ కార్యక్రమంలో పాల్గొని అన్ని కులాలు పట్ల రెడ్డి సామాజిక వర్గం సమ భావనతో నడుచు కుంటారని తెలిపారు. డాక్టర్ శ్రీనివాస్ విద్యావ్యవస్థను సంకటితం చేయడమే మా లక్ష్యం అని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం నుంచి కూడా మన రెడ్డి సోదరులు ఈ ఆవిష్కరణలో పాల్గొన్నారు. రాజశేఖర్ రెడ్డి జిజి రెడ్డి పాల్గొని పిల్లలకు అన్ని వసతులతో కూడిన సదుపాయాలు కల్పించి సమాజంలో ఇలా నడుచుకోవాలో నేర్పి నేర్పించాలని విద్యాసంస్థల అధినేతలను కోరారు.

## ఎమ్మెల్యే చేతుల్లో మీదుగా పలు ప్రారంభోత్సవాలు

**పలమనేరు, మేజర్‌న్యూస్ :** ఎమ్మెల్యే ఎన్.అమరనాథ రెడ్డి చేతుల మీదుగా బైరెడ్డిపల్లి మండల కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్ర మాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. బైరెడ్డిపల్లి పంచాయతీలోని చీలంపల్లెలో గోకులం(పశువుల) షెడ్‌ను మొదట ఆయన ప్రారంభించారు. అనంతరం మండల కేంద్రంలో వోల్టేజ్ సమస్య పరిష్కారంలో భాగంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్ ఫార్మర్‌ను అదేవి ధంగా ఎన్టీఆర్ సుజల స్రవంతి కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులకు కొత్త పింఛన్ లను పంపిణి చేశారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని అన్ని వార్డులను పరిశీలించి త్వరలో ఏర్పాటు చేయనున్న మెటర్నిటీ వార్డుకు సంబంధించి పలు సూచనలు, సలహాలను అందించారు. కార్యక్రమాల లో పలు శాఖ అధికారులతో పాటు బైరెడ్డిపల్లి మండల నాయకులు కిషోర్ గౌడ్, సుబ్రహ్మణ్యం శెట్టి, చంద్రారెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ లక్ష్మీనరసింహ విద్యాసంస్థలో..

## నూతన సంవత్సర వేడుకలు

**కార్వేటినగరం మేజర్‌న్యూస్ :** కార్వేటి నగరంలో ఉన్న లక్ష్మీనరసింహ విద్యాసంస్థల్లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంస్థ నిర్వహణ దిలీప్ కుమార్ మాట్లాడుతూ.. నూతన సంవత్సరం ప్రతి విద్యార్థి జీవితంలో వెలుగు నింపాలని పర్యావరణ పరిరక్షణకు ప్రతి విద్యార్థి ముందుకు రావాలని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ కిషోర్ మాట్లాడుతూ.. ఈ సంవత్సరం గణిత పరంగా ప్రత్యేకత సంతరించుకు న్నదని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ జమున, శరవణ, ఉపాధ్యా యులు వేణుగోపాల్, భవాని, శీను, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉద్యోగ సమస్యలకు సంజీవని విద్యాసాగర్

**పలమనేరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో ప్రతిష్ఠా త్మక ఉద్యోగ సంఘం ఏ.పీఎన్జీజీఓ అసోసియేషన్ నందు ఇప్పటి వరకు పశ్చిమ కృష్ణా జిల్లా సంఘ అధ్యక్షులుగా భాధ్యతలు నిర్వహించిన ఆలపాటి విద్యాసాగర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భం గా పలమనేరు నుండి సంఘం ఆద్వర్యంలో విజయవాడ ఎన్జీఓ హెూం నందు కలిసి అభినందలు తెలిపారు. ఈ సందర్భంగా పలమనేరు ఎన్జీజీ ఓ సంఘం అధ్యక్షుడు ఆనందబాబు మాట్లాడుతూ.. ఉద్యోగుల సమస్య లకు సంజీవనిలాగా ఈ రోజు నూతన ప్రధాన కార్యదర్శి పని తీరు ఉండ బోతుందని ఆశాభావం వ్యక్తం చేసి వారిని అభినందించారు. జిల్లా సంఘం ఉపాధ్యక్షులు లక్ష్మీపతి యాదవ్ మాట్లాడుతూ ఒక సమర్థవం తమైన నాయకుడిని ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకొన్న రాష్ట్రంలోని లక్షలాదిమంది ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలమనేరు ఎన్జీఓ ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయాన్ని తనిఖీ చేసిన ఎంపిడిఓ

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్ :** మండలంలోని లింగాపురం గ్రామ సచివాలయాన్ని పెద్దపంజాణి ఎంపీడీవో బాలాజీ మంగళవారం సా యంత్రం తనిఖీ చేశారు. సచివాలయ సిబ్బంది సకాలంలో ఉదయం హాజరవడంతోపాటు, సచివాలయం లో సాయంత్రం వరకు వుండి తప్ప నిసరిగా ఆన్లైన్లో హాజరు నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. అంగన్వాడీ పిల్లలకు ఆధార్ కార్డులు, పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రాలు జారీ చేయడంలో మహిళా సంరక్షణ కార్యదర్శులు, అంగన్వాడి టీచర్లు సమన్వయంతో పని చేయాలన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ రైతులు వారి వివరాలతో ఈ కేవైసీ పూర్తి చేసుకోవడం తప్పనిసరని, ఈ సర్వే కార్యక్రమాన్ని సచివాలయ సిబ్బంది 100శాతం పూర్తి చేయాలని ఎంపిడిఓ ఆదేశించారు. స్వంత ఇండ్లలో వారి స్వగృహాలలో సూర్య ఘర్ ద్వారా సౌర శక్తి ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటుకు ఆసక్తి కలిగిన గ్రామీణ ప్రజల నుండి వివరాలు సేకరించాలని కూడా సిబ్బందికి సూచించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో లింగాపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ రుద్రమూర్తి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మద్యం తాగి అల్లర్లు చేస్తే జైలుకే : ఎస్ఐ


**ఎస్ఆర పురం, మేజర్‌న్యూస్:** నూతన సంవత్సరం వేడుకల పేరుతో డిజె సౌండ్లు మద్యం తాగి అల్లర్లు చేస్తే జైలుకే పరిమితం అవుతారని ఎస్ఆర్ పురం ఎస్సై సుమన్ తెలిపారు.. నూతన సంవత్సర వేడుకలు ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సవంతో జరుపుకోవాలని సంబరాలు పేరుతో హద్దులు మీరితే సహించే ప్రసక్తే లేదని ఎస్ఐ సుమన్ తెలిపారు. అలాగే ఈ నూతన సంవత్సర వేడుకల్లో చిన్న పిల్లల వద్ద ద్విచక్ర వాహనాలు ఇచ్చినడిపితే తల్లిదండ్రులకు పై కేసు నమోదు చేస్తాం.. బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగుతూ బైక్ త్రిబుల్ రైడింగ్ లు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై సుమన్ తెలిపారు.

# సీపీఐ కార్యాలయంలో జెండాను ఆవిష్కరించిన బలిజేపల్లి




**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి భారత గడ్డపై సీపీఐ పోరాటాల చరిత్ర మరువలేనిదని శత వార్షికోత్సవ సందర్భంగా మంగళవారం కావలి సీపీఐ కార్యాలయంలో సీపీఐ సీనియర్ నాయకులు బలిజే పల్లి వెంకటేశ్వర్లు జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. అనంతరం కావలి పట్టణ అంబేద్కర్ విగ్రహం నుండి పొట్టి శ్రీరాములు విగ్రహం వరకు భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 1925 డిసెంబర్ 20 కాన్పూర్‌లో ఆవిర్భంచిన సీపీఐ 100 సంవత్సరాల ప్రస్థానంలో ఎన్నో విజయాలను సాధించిందని దున్నే వాడికి భూమి అనే నినాదంతో భూమిలేని నిరుపేదలకు భూ పోరాటం చేసి భూమి పంపిణీ చేసిన ఘనత కూడా సిపిఐకే దక్కుతుందని తెలిపారు. నిరంకుశ పాలకుల గుండెల్లో వణుకు పుట్టించిన సిపిఐ చరిత్ర పేద మధ్య తరగతి సమస్యలు పరిష్కరించడంలో రాజీలేని పోరాటం చేస్తుందని తెలిపారు. ఎమర్జెన్సీ సమయంలో కూడా కమ్యూనిస్టులపై నిర్బంధం కొనసాగించిన ప్రజా ఉద్యమాలు నడుపుతున్న చరిత్ర సీపీఐ. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత మత రాజకీయాలు చేస్తుందని భారత రాజ్యాంగం ద్వారా ఎన్ని కై రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన కేంద్ర హెూమ్ మంత్రి అమిత్ షా అంబేద్కర్ వాక్యాలు చేశారని వారు తెలిపారు. నెల్లూరు జిల్లా కావుల్లో ఈ శత జయంతి ఉత్సవాలు జరుపుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమం జిల్లా సెక్రెటరీ సిహెచ్ రాజగోపాల్, ఏపీ వ్యవసాయ శాఖ కార్మిక సంఘ జిల్లా అధ్యక్షులు దమ్ము దుర్గాబాబు, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి కె.నాగరాజు, సీపీఐ నాయకులు పి.బోస్ నరసింహారావు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు భూముల్లో నోషనల్ ఖాతాలను సరిచేయాలి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** బండగానిపల్లి రెవెన్యూ గ్రామం పరిధిలో గందరగోళంగా ఉన్న రైతుల భూముల వివరాలను సరిచేసి రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలని సీపీఎం నాయకుడు వెంకటయ్య, పలువురు గ్రామస్థులు మంగళవారం బిజ్జంపల్లి గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సులో తహసీల్దారు. సుభద్ర దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పలువురు రెవెన్యూ గ్రామానికి సంబంధించి రీ సర్వే సమయంలో భూముల వివరాలు తప్పులతడకలుగా నమోదయ్యాయన్నారు. పలువురు రైతుల భూములకు నోషనల్ ఖాతాలు నమోదయ్యాయన్నారు. డబుల్ ఎంట్రీలు, భూ పంపిణీలో ప్రజలు పట్టాలిచ్చిన భూములకు రైతు పేరు కాకుండా ప్రభుత్వ భూమిగా నమోదు చేసి ఉన్నారన్నారు. తప్పులుగా ఉన్న వివరాలను సరిచేయాలని డిమాండ్ చేశారు అలాగే ఆక్రమణ జరిగిన ముస్లింల శ్మశానికి స్థలాన్ని కాపాడి పట్టా ఇవ్వాలని వినతిపత్రం అందజేశారు. విచారణ చేయించి తగిన చర్యలు తీసుకుంటామని తహసీల్దారు తెలిపారు. ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో స్మశాన స్థలాన్ని కాపాడాలని తహసిల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో ఆర్ఐ సురేంద్ర సర్వేయర్ శ్రీకాంత్ విఆర్ఓ రాజేష్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఒకరోజు ముందే పింఛన్ల పంపిణీ



**జలదంకి, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పథకంలో లబ్ధి పొందుతున్న జలదంకి పంచాయతీలోని లబ్ధిదారులకు సోమశిల ప్రాజెక్టు వైస్ చైర్మన్ పులుగుంట మధుమోహన్‌రెడ్డి ఇంటింటికి వెళ్లి సొమ్ములను అందజేశారు. నేడు జనవరి ఒకటి నూతన ఆంగ్ల సంవత్సరం తొలి రోజు కావడంతో సిబ్బందిపై పని ఒత్తిడి లేకుండా చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఉదయం నుంచి పింఛన్లు ఇంటికి వెళ్లి వృద్ధులకు, వితంతువులకు పింఛన్ అందజేస్తుండటంతో నిజమైన సంక్రాంతి వృద్ధుల కళ్ళల్లో కనిపిస్తుందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ ప్రజా సంక్షేమానికి కూటం ప్రభుత్వం కట్టుబడి ఉందని మీకు ఏమైనా సమస్యలు ఉంటే మాకు తెలియజేయండి అంటూ పులుగుంట మధుమోహన్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మారుబోయిన నారాయణ, కూరపాటి దయాకర్ రెడ్డి, మారుబోయిన సుందరయ్య, పులుగుంట మహేందర్ రెడ్డి, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ వేలంపాట రద్దు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి పంచాయతీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన బస్టాండ్ సెంటర్లో వాహనాల రుసుం వసూళ్ల వేలంపాటను రద్దు చేసినట్లు పంచాయతీ ఈవో షేక్ కరీముల్లా మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేలంపాట అసంపూర్తిగా ముగియడంతో సర్పంచ్ సైతం వేలం పాటను రద్దు చేసినట్లు ప్రకటించారన్నారు. ఈ సమావేశంలో 10 మంది వార్డు సభ్యులు పాల్గొనగా వారిలో 8మంది వేలంపాటను రద్దు చేయాలని సూచించడంతో రద్దు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ముర్తుజా హుస్సేన్, వార్డుసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 3న జాబ్మేళా

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక మేకపాటి రాజమోహన్‌రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 3న జాబ్మేళా నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎల్.నారాయణస్వామి మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్, ఎంప్లాయిమెంట్ ఆఫీస్, సీడాప్ల ఆధ్వర్యంలో జరిగే ఈ జాబ్ మే ళాకు బ్లూస్టార్, గ్రీన్టేక్, ఎయిర్టెల్ పేమెంట్ బ్యాంకు కంపెనీలు పాల్గొని ఇంటర్వ్యూలు నిర్వహిస్తాయన్నారు. 10వ తరగతి, డిగ్రీ, ఐటీఐ చదివిన నిరుద్యోగ యువత ఈ జాబ్మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9177824585, 9491284199 అనే నెంబర్లను సంప్రదించాలని ఆయన కోరారు.

# యూరియా అధికంగా వాడితే నష్టం



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** రబి వరి సాగులో రైతులు ఎక్కువ మోతాదులో యూరియాను వాడ రాదని మండల వ్యవసాయ అధికారి వెంకట కృష్ణయ్య తెలిపారు. మండలంలోని ఊటుకూరు, పెద్దపాలెం గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వరి సాగులో ఎక్కువ మోతాదులు యూరియా వాడడం వల్ల అగ్గి తెగులు, పాము పొడ తెగులుతోపాటు దోమపోటు వంటి వాటివి వచ్చే ప్రమాదం ఉందన్నారు. అలాగే వరి సాగులో ఎదుగుదల దుబ్బులు ఆశించిన స్థాయిలో రావటం లేదని గుర్తించామన్నారు. ఇందుకుగాను ఎకరా పొలంలో 25కేజీల యూరియాకు 15 కేజీల ఎంఓపినీ కలిపి 15 నుంచి 20 రోజుల వ్యవధిలో పిచికారి చేయటం వల్ల పంట ఎదుగుదల ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ప్రవీణ్ రైతులు పాల్గొన్నారు.

## జలదంకి పంచాయతీలో వీధి దీపాలు ఏర్పాటు



**జలదంకి, మేజర్‌న్యూస్ :** జలదంకి మండలంలోని జలదంకి పంచాయతీలో గ్రామ పంచాయతీ వైస్ సర్పంచి కూరపాటి మాలకొండ రెడ్డి ఆధ్వర్యంలో నూతన విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాలకొండ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు చాలావరకు వీధి విద్యుత్ దీపాలు మరమ్మతులకి గురికావడంతో గ్రామ పంచాయతీలో ప్రజలు రాత్రి సమయంలో వెల్తురు లేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో సంబంధిత అధికారుల సమన్వయంతో మరమ్మతులకు గురైన వాటి స్థానంలో మంగళవారం నూతన వీధి విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయడం జరిగిందని పంచాయతీ వైస్ సర్పంచ్ కూరపాటి మాలకొండ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో గోసు ప్రసాద్, ఆతిన శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు : తుమ్మల



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు ప్రజలకు పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆత్మకూరు మున్సిపల్, మండల అధికారులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, తెలుగుదేశం ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అన్నివర్గాల ప్రజలకు చంద్రారెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ నూతన 2025 సంవత్సరంలో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

## 2న పంచాయతీ గ్రామసభలు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు మండలంలోని 17 పంచాయ తీల్లో ఈనెల 2న పంచాయతీ గ్రామసభలు నిర్వహించాలని ఎంపీడీవో అప్పాజీ మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆయా గ్రామసభల్లో వివిధ శాఖల కార్యక్రమాలను చర్చించి తీర్మాలను చేయాలన్నారు. ఆ తీర్మానాలను నివేదిక రూపంలో 13వ తేదీలోపు కార్యాలయంలో అందజేయాలన్నారు.

# విఆర్ హై స్కూల్‌కు పూర్వ వైభవం తీసుకు వస్తాం..

- నేను 6 నుంచి 10వ తరగతి వరకు ఇక్కడే చదువుకున్నా
- రాష్ట్రంలోనే బెస్ట్ స్కూల్‌గా వీఆర్ స్కూల్లు తీర్చిదిద్దుతాం
- మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో నాలుగు ప్రాంతంలో కార్పొరేట్ స్థాయిలో స్కూల్ నుంచి జూనియర్ కాలేజ్ వరకు విద్యను అందించేందుకు విద్యాశాఖ మంత్రి లోకేష్ అంగీకరించారని రాష్ట్ర మునిసిపాల్, అర్బన్ డెవలెప్ మెంట్ శాఖ మంత్రి డాక్టరు పొంగూరు నారాయణ తెలిపారు. మంగళవారం నెల్లూరు నగరంలోని విఆర్ హైస్కూల్‌ను మంత్రి సందర్శించారు. అనతంరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. 2025 విద్యా సంవత్సరంలో స్కూల్, జూనియర్ కాలేజ్‌లను అందించేందుకు విద్యాశాఖ, మునిసిపాల్ శాఖలు సంయుక్తంగా కార్యాచరణ సిద్ధం చేసుకుంటున్నాయని వెల్లడించారు. గతంలో తాను వీఆర్ హైస్కూల్‌లో ప్రారంభించిన రెసిడెన్సీల్ కాలేజ్‌లో పేద వర్గాలకు చెందిన దాదాపు 300 విద్యార్ధిని విద్యార్థులు చదువుకున్నరని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రెసిడెన్సీల్ కాలేజ్ మూసివేసిందని అవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోనే బెస్ట్ స్కూల్‌గా వీఆర్ స్కూల్‌ను తీర్చిదిద్దుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ, టీడీపీ నాయకురాలు టీ.అనూరాధ, విజేత తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర హెూం మంత్రి అమిత్ షాను బర్తరఫ్ చేయాలి



**బోగోలు, మేజర్‌న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం మంత్రి అమీషాను వెంటనే భర్త రఫ్ చేయాలని సిపిఎం బోగోలు మండల శాఖ కార్యదర్శి తుమ్మల వెంకయ్య డిమాండ్ చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు దేశవ్యాప్తంగా జరుగుతున్న నిరసనలు చేస్తున్న సందర్భం మంగళవారం బోగోలు తాసిల్దారు కార్యాలయంలో తాసిల్దార్ సురేష్ బాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల సీపీఎం కార్యదర్శి తుమ్మల వెంకయ్య విలేకరులతో మాట్లాడుతూ.. భారతదేశ అత్యున్నతమైన పార్లమెంట్ నిండు సభలో పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అవమానించినట్లు మాట్లాడడం శోచనీయమని తెలిపారు. నేటి సమాజంలో మానవుడు స్వేచ్ఛ స్వతంత్రాలతో బతుకుతున్నాడు అంటే కేవలం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం వలెనని తెలుసుకోవాలని, అమిత్ షా అనుభవిస్తున్న పదవి ఆయన పెట్టిన బిక్ష అని తెలిపారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ను కించపరిచే విధంగా మాట్లాడిన కేంద్ర హెూం మంత్రి అమీషాను వెంటనే పార్లమెంటు నుండి బత్రఫ్ చేయాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా పార్లమెంట్లో జరిగిన సంఘటనపై ఇంతవరకు మాట్లాడకపోవడం సిగ్గుచేటని, దీనిని ప్రజలు గమనిస్తున్నారని ,దీనిపై రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే భారీ మూల్యం చెల్లించే రోజులు దగ్గరపడ్డాయని తెలిపారు. దీనిపై సీపీఎం వామపక్షాలు దేశవ్యాప్తంగా పోరాటం చేస్తున్నారని, రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి వెంటనే స్పందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల సిఐటియు కార్యదర్శి బాదుల్లా, సిఐటియు ఉపాధ్యక్షులు ఎస్.కె అన్వర్ బాష, మండల వ్యవసాయ సభ్యులు పొట్లూరి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## కంటైనర్‌లో మద్యం దుకాణం ఏర్పాటు..

# కంటైనర్‌ను సీజ్ చేసిన తహసిల్దార్

**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండలం కలిచేడులో ప్రభుత్వం స్థలంలో మద్యం షాపు ఏర్పాటు చేసిన మద్యం షాపుపై గ్రామస్తులు కలిసి జిల్లా కలెక్టర్‌కు పిర్యాదు చేశారు. మద్యం షాపు కంటైనర్లలో పెట్టి అమ్మకాలు సాగిస్తున్నారు. మద్యం సేవించి మద్యం ప్రియులు ఎక్కడ ఇళ్లల్లోకి దూరతారో అని భయాందోళనకు గురైన గ్రామస్తులు సోమవారం కలెక్టర్‌కు విన్నవించుకోగా స్పందించిన కలెక్టర్ మధ్యాహ్నం కంటైనర్‌కు ఇచ్చి వున్న విద్యుత్తు సర్వీసును తొలగించారు. మంగళవారం సైదాపురం తహశీల్దార్ రమాదేవి కలిచేడులో ఏర్పాటు చేసిన కంటైనర్‌లో నిబంధనలకు విరుద్ధంగా మద్యం షాపును ప్రభుత్వ కాలువను పూడ్చి నిబంధనలకు విరుద్ధంగా పెట్టి వుందని సీల్ చేశారు. గత నెల 21వ తేదీ ఆందోళన జరగగా ఖాతర్ చేయకుండా మా ఇష్టం మేము ఎక్కడైనా పెడతాం మాకెవ్వరు అడ్డొస్తారో చూస్తాం అంటూ ఊర్లో వాళ్ళు ఎక్కడికైనా పొండి ఎవడికి చెప్పుకుంటారో చెప్పుకోండి అనేలా రెచ్చి పోయె విధంగా ప్రతి దాడికి దిగారు. దీంతో గ్రామస్తులు కలెక్టర్‌కు ఆర్డీఓకు సమస్యను విన్నవించారు. వీడియో



క్లిప్పింగ్స్‌తో పాటుఫోటోలను చూసిన కలెక్టర్ తక్షణమే చర్యలకు ఆదేశించారు. దీంతో సైదాపురం మండల తహసిల్దార్ రమాదేవి మద్యం వ్యాపారం కంటైనర్‌కు సీల్ వేశారు. మద్యం కంటైనర్ సీల్ వేసే కార్యక్రమంలో తహశీల్దార్ రమాదేవితోపాటు మండలం సర్వేయర్ లాలి వెంకటేశ్వర రావు, వీఆర్ఓ రమణయ్యలు తదితరులు పాల్గొన్నారు.



## నీలగిరి సంఘం మండలం బీజేపీ అధ్యక్షులుగా మల్లి రవి

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** భారతీయ జనతా పార్టీ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా నీలగిరి సంఘం (34, 35, 36, 37, 38, డివిజన్లు ) మండలాధ్యక్షులుగా రెండోసారి మల్లి రవిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మల్లీ రవి మాట్లాడుతూ.. నాపై నమ్మకం ఉంచి నన్ను రెండోసారి కూడా మండలాధ్యక్షుడుగా ఎన్నుకోవడం చాలా సంతోషంగా ఉందని తన ఎంపికకు సహకరించిన మండలంలోని బూత్ అధ్యక్షులకు, సీనియర్ నాయకులకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ వెంపుళూరు భాస్కర్ గౌడ్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు యాకసిరి పణి రాజుగారు, రాష్ట్ర లీగల్ సెల్ నాయకులు రాజేంద్రప్రసాద్, రాహుల్, రమేష్, రాజేష్, రాజశేఖర్, మల్లిఖార్జున్, మధు, ప్రదీప్, వెంకట స్వామి, నారాయణ, గురవయ్య, కృష్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలకు దూరం



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర నియోజకవర్గ ప్రజలకు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు అందరికీ పేరుపేరునా నూతన సంవత్సర శుభాకాంక్షలను మంగళవారం తెలియజేశారు. రెండు రోజులపాటు నెల్లూరు నగర ప్రజలకు అందుబాటులో ఉండడం లేదని పేర్కొన్నారు. నూతన సంవత్సర సందర్భంగా మీరు, మీ కుటుంబ సభ్యులు నూతన సంవత్సరంలో మంచి ఆరోగ్యం, సుఖ సంతోషాలు కలగాలని మనస్ఫూర్తిగా భగవంతుని ప్రార్థిస్తున్నాని పేర్కొన్నారు. ఇటీవలే మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణించగా ప్రభుత్వం వారం రోజుల పాటు సంతాప దినాలను ప్రకటించడం తెలిసిందేనని చెప్పారు. దీనివల్ల జనవరి 1, 2 తేదిలలో నూతన సంవత్సర వేడుకలకు దూరంగా ఉంటున్నామని పేర్కొన్నారు. కావున రెండు రోజులు నెల్లూరు సిటీ నియోజకవర్గంలో అందుబాటులో ఉండ లేనందుకు క్షమించాలని కోరారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానం 2025 నూతన ఆంగ్ల సంవత్సరం సందర్భంగా నూతన సంవత్సర క్యాలెండర్ నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మంగళవారం సాయంత్రం వారి నివాసంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో దేవస్థాన సహాయ కమిషనర్, కార్య నిర్వహణ అధికారి అర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి, ఆలయ అర్చకులు, వేద పండితులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు : మేకపాటి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి నియోజకవర్గ ప్రజలందరికీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి, యువ నేత మేకపాటి అభినవ్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ 2025వ నూతన సంవత్సరంలో అందరూ సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో, శాంతి సామరస్యాలతో వర్ధిల్లాలని ఆర్థికంగా పురోభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. యువత ఉజ్వల భవిష్యత్, కొత్త అవకాశాలను అన్వేషించడానికి, నూతన లక్ష్యాలను సాధించడానికి నూతన సంవత్సరం ప్రేరణని ఇస్తుందని పేర్కొన్నారు.

## శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కాకర్ల



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ప్రజలు, రైతులు సుఖసంతోషాలతో నూతన సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా పాత 2024 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ, నూతన సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ ప్రజలకు మంచి ఆరోగ్యం కలుగు చేయాలని సుఖ సంతోషాలతో సంక్రాంతి పండుగ కుటుంబ సమేతంగా జరుపుకోవాలని, పట్టణ ప్రజలకు మంచి జరగాలని దేవుని ప్రార్థిస్తూ నూతన సంవత్సరం, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

## బుచ్చిరెడ్డిపాలెం అర్బన్ అధ్యక్షుని ఎన్నిక

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** భారతీయ జనతా పార్టీ బుచ్చిరెడ్డిపాలెం అర్బన్ అధ్యక్షునిగా రామిశెట్టి కళ్యాణ్ కుమార్‌ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల జిల్లా ఆర్వో వెంబులూరి భాస్కర్ గౌడ్, బుచ్చిరెడ్డిపాలెం అర్బన్ ఆర్వో రఘునాథ్ రాజుగారు, పోలింగ్ బూత్ కమిటీ అధ్యక్షులు, క్రియాశీలక సభ్యులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.